రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు :
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 47 | గురువారం 13 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 47 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 13 THURSDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00

## జనసేన ఆవిర్భావ సభకు నామకరణం చేసిన పవన్...




అమరావతి: ఈ నెల 14న జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు 'జయకేతనం' అని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నామకరణం చేశారు. ఈ విషయాన్ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ వద్ద జనసేన పార్టీ నిర్వహిస్తున్న 'జయ కేతనం' సభ రాష్ట్ర చరిత్రలో నిలిచిపో తుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి జనసై నికులు, వీర మహిళలు తరలిరానున్నారని... ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడుల నుంచి సైతం పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరిగే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని మనోహర్ తెలిపారు. ఈ ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునే విధంగా మూడు ముఖద్వారాలకు వారి పేర్లు పెటా ్టమని ఆయన వెల్లడించారు. తొలి ద్వారా నికి పిఠాపురం మహారాజు శ్రీ రాజా సూర్య రావు బహదూర్ పేరు పెట్టామని తెలిపారు. ఆయన విద్యాభివృద్ధికి, సేవా కార్యక్రమా లకు ఎనలేని కృషి చేశారని వివరించారు. రెండవ ద్వారానికి రాష్ట్రవ్యా ప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సహాయం చేసిన దొక్కా సీతమ్మ పేరు పెట్టామని వెల్లడిం చారు. ఇక మూడవ ద్వారానికి విద్యాస ంస్థలు స్థాపించి చరిత్ర సృష్టించిన మల్లాది సత్యలింగం నాయకర్ పేరు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ ముగ్గురు మహా నుభావులు ఆయా ప్రాంతాల కు చేసిన సేవలను స్మరించు కుంటూ, వారి స్ఫూర్తిని భావితరాల కు అందించే లక్ష్యంతో ఈ నిర్ణ యం తీసుకున్నట్లు మనోహర్ పే ర్కొన్నారు. భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు జన సేనకు అఖండ విజయాన్ని అంది ంచారని మనోహర్ అన్నారు. పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజ యం సాధించిందని, ఇది జనసైని కులు, వీర మహిళలు, నాయకుల నిస్వార్థ సేవలకు ఫలితమని ఆయన కొని యా డారు. ఈ విజ యాన్ని పురస్కరిం చుకుని, పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ, పిఠాపు రం ప్రజ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేసేం దుకు ఈ సభను నిర్వహి స్తున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 14న జరిగే ఈ సభలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటా యని ఆయన వివరించారు.

## రూ.72,000 చొప్పున చంద్రబాబు ప్రభుత్వం బాకీ

### లెక్కలతో జగన్ లా పాయింట్లు



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్సీపీ రాష్ట్రవ్యా ప్తంగా నిర్వహించిన యువత పోరు విజయవంతమైంది.

**తొలి హెచ్చరిక..** ఈ సందర్భంగా చంద్రబాబుకు ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘాటు విమర్శలు సంధించారు. ఈ ఆందోళన విజయవంతం కావడాన్ని తొలి హెచ్చరికగా అభివర్ణించారు. యువత పోరును అణచివేయడానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయత్నించిందంటూ ఆరోపించారు.

**చదువులకు దూరం చేసే కుట్ర..** పేద విద్యార్థులను చదువులకు దూరం చేసే చంద్రబాబు ప్రభుత్వ కుట్రపై తాము ప్రజాస్వామ్యయుతంగా నిర్వహించిన యువత పోరు ద్వారా గళమెత్తిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగులపై పోలీసుల దౌర్జన్యాలను తీవ్రంగా ఖండిస్తున్నా నని అన్నారు. పలుచోట్ల పోలీసులతో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూసినా వాటన్నింటినీ అధిగమించి కదం తొక్కారని చెప్పారు.

**కూటమి ప్రభుత్వం పెడుతున్న కష్టాలపై..** అధికారంలోకి వచ్చింది మొదలుకుని కూటమి ప్రభుత్వం పెడుతున్న కష్టాలపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నిలదీశారని, నిరుద్యోగులు, విద్యార్థులు మీకు పంపిన తొలి హెచ్చరిక అన్నారు. ఈ సందర్భంగా తమ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన

## రీ సర్వేలో తలెత్తిన సమస్యలను పరిష్కరించాం



అమరావతి: గత ప్రభుత్వ కాలంలో జరిపిన రీ సర్వేలో తలెత్తిన సమస్యలను దాదాపు 98 శాతం పైగా పరిష్కరించామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. జాయింట్ ఎల్పీఎమ్ లలో ఏర్పడిన సమస్య కారణంగా భూ యజమానులు భూములు మ్యుటేషన్ చేసుకునేందుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని, గత ప్రభుత్వం శాస్త్రీయంగా రీ సర్వే ప్రాజెక్ట్ ను అమలు చేయకపోవడం వలనే ఈ సమస్యలు తలెత్తాయని చెప్పారు. మంగళవారం శాసనసభలో రీ సర్వేలో తలెత్తిన సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధాన మిచ్చారు. జాయింట్ ఎల్పీఎమ్ లలో సమస్యలు ఉత్పన్నమయ్యాయని చెప్పారు. ఒకే ఎల్పీఎమ్ లో వేర్వేరు భూ యజమానులు ఉండడంతో వారిని వ్యక్తిగత ల్యాండ్ పార్సిల్స్ గా సబ్ డివిజన్ చేసేంత వరకు వారు తమ ఆస్తులను మ్యుటేషన్ లేదా రిజిస్ట్రేషన్ చేయించడానికి ఇబ్బంది ఏర్పడిందన్నారు. జాయింట్ ఎల్పీఎమ్ లను విడగొట్టి రిజిస్ట్రేషన్ కు అనుకూలంగా మార్చేందుకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆన్లైన్ సబ్ డివిజన్ సిటిజన్ సర్వీసులను ప్రవేశపెట్టా మన్నారు. సబ్ డివిజన్ చేసుకునే భూ యజమానులకు 01.01.2025 నుండి ఆరు నెలల పాటు ఫీజు నుండి మినహాయింపు నిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. భూ యజమానులు ఇబ్బంది లేకుండా తమ భూములను సబ్ డివిజన్ చేయించుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. భూ యజమానుల కోరిక మేరకు సరిహద్దు తప్పులను సరిచేసేందుకు గాను బీఎస్ఓ 34 పేరా నెంబర్ 8 లో వీలు కల్పించబడిం దన్నారు. ఇప్పటివ రకు సబ్ డివిజన్ కోసం 85,571 దరఖాస్తులు రాగా 69,142 దరఖాస్తులను పరిష్కరించామన్నారు. ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యల కారణంగా ప్రస్తుతం రైతులు, భూయజమానులు తమ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ఎటువంటి ఇబ్బందులు లేవని చెప్పారు.

## టీచర్లకు ఇక యాప్‌ల భారం ఉండదు: మంత్రి నారా లోకేశ్



అమరావతి: రాష్ట్ర విద్యా వ్యవస్థలో సంస్కరణలపై శాసనమండలిలో నేడు స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. ఇకపై ఏపీలో టీచర్లకు యాప్ ల భారం ఉండదని స్పష్టం చేశారు. ఉధ్యాయులపై గతంలో పెట్టిన కేసులను ఎత్తివేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం విద్యాశాఖను నిర్లక్ష్యం చేసిందని, దాని ఫలితంగానే విద్యార్థులు నైపుణ్యాలను కోల్పోయారని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న సమస్యలను పరిష్కరించి, రాబోయే నాలుగేళ్లలో విద్యావ్యవస్థను గాడిలో పెట్టడమే లక్ష్యంగా పనిచే స్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమ య్యారని, దీనికి ప్రధాన కారణం జీవో 117 అని లోకేశ్ పేర్కొన్నారు. ఈ జీవో కారణంగానే అనేక పాఠశాలలు మూతపడ్డాయని, సింగిల్ టీచర్ పాఠశాలల సంఖ్య పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, గత ప్రభుత్వం రికార్డులను తారుమారు చేసిందని, డ్రాప్ బాక్స్ వ్యవస్థ ద్వారా లక్షల మంది విద్యార్థుల వివరాలను తప్పుగా చూపించారని ఆరోపించారు. దీనివల్ల డ్రాపౌట్ రేటు 12.5%కి పెరిగిందని తెలిపారు. నాడు-నేడు కార్యక్ర మం కింద చేపట్టిన పనులకు నిధులు విడుదల చేస్తామని, పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగు పరుస్తామని హామీ ఇచ్చారు. ఆక్స్ ఫర్డ్ డిక్షనరీ, నోట్ బుక్స్, చిక్కీలు, గుడ్లు వంటి వాటిపై గత ప్రభుత్వం నాయకుల ఫోటోలు వేసుకుందని విమర్శించారు. ప్రస్తుతం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్కూల్ కిట్లు అందిస్తున్నామని, వాటిపై ఎలాంటి రాజకీయ రంగులు, నాయకుల ఫోటోలు ఉండవని స్పష్టం చేశా రు. పాఠశాలల్లో పిల్లల పుస్తకాల బరువు తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామని, సెమిస్టర్ విధానంలో మొదటి సెమిస్టర్ కు రెండు పుస్తకాలు, రెండో సెమిస్టర్ కు రెండు పుస్తకాలు చొప్పున అందిస్తామని తెలిపారు.

## మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం అందుకున్న ప్రధాని మోదీ



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ మారిషస్ పర్యటన కొనసాగుతోంది. మోదీకి మారిషస్ దేశ అత్యున్నత జాతీయ పురస్కారం ప్రదానం చేశారు. ఈ విశిష్ట పురస్కారాన్ని తాను వినమ్రంగా స్వీకరి స్తున్నానని, మారిషస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుం టున్నానని మోదీ పేర్కొన్నారు. మారి షస్ సోదర సోదరీమణులం దరికీ నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుకు ంటున్నాను అంటూ సందేశం ఇచ్చారు. ఇది నా ఒక్కడికి లభించిన పురస్కారంగా భావించడంలేదని, 140 కోట్ల మంది భారతీయులకు లభించిన గౌరవంగా భావిస్తున్నానని మోదీ పేర్కొన్నారు. కాగా, మారిషస్ రాజధాని పోర్ట్ లూయిస్ లో మోదీకి నిన్న ఘన స్వాగతం లభించింది. మారిషస్ ప్రధాని నవీన్ రామ్ గులామ్ స్వయంగా ఎయిర్ పోర్టుకు వచ్చి భారత ప్రధానికి స్వాగతం పలకడం విశేషం.

## ఏపీ హైకోర్టులో పోసానికి ఎదురుదెబ్బ



అమరావతి: సీఐడీ పీటీ వారెంట్‌కు బ్రేక్ వేయాలన్న పోసాని కృష్ణమురళి ప్రయత్నం విఫలమైంది. ఆయన దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. సీఐడీ పీటీ వారెంట్ ను రద్దు చేయాలన్న ఆయన విజ్ఞప్తిని ఉన్నత న్యాయస్థానం తోసిపు చ్చింది. హైకోర్టు నిర్ణయంతో పోసాని తీవ్ర నిరాశకు గుర య్యారు. పోసానిని ఇప్పటికే పీటీ వారెంట్‌పై కర్నూలులో అదుపులోకి తీసుకున్నామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలియజేశారు. ఆయన్ని మంగ ళగిరి మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచేందుకు కర్నూలు నుంచి తీసుకువస్తున్నట్లు పీపీ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి పోసాని పిటిషన్‌ను కొట్టివేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## నన్ను ఎంతో అవమానించారు... కష్టపెట్టారు...

### వారిని పక్కన పెట్టకపోతే జగన్‌కు భవిష్యత్తు ఉండదు: విజయసాయిరెడ్డి



అమరావతి: కాకినాడ పోర్టు వాటాలను బలవంతంగా బదిలీ చేయించుకున్నారన్న కేసులో నిందితుడిగా ఉన్న మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి సీఐడీ విచారణ ముగిసింది. విచారణ అనంతరం ఆయన మీడియాలో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో ఎదగడానికి తనను కొందరు కిందకు లాగారని ఆయన అన్నారు. వైసీపీ అధినేత జగన్ చుట్టూ ఉన్న కోటరీ కారణంగా ఆయనకు తీవ్ర నష్టం జరుగుతోందని చెప్పారు. కోటరీ నుంచి బయటకు రాకపోతే జగన్ కు రాజకీయ భవిష్యత్తు ఉండదని అన్నారు.తన మనసులో జగన్ కు సుస్థిరమైన స్థానం ఉందని విజయసాయి చెప్పారు. జగన్ మనసులో మాత్రం తనకు స్థానం లేదని... అందుకే తాను పార్టీ నుంచి బయటకు వచ్చేశానని తెలిపారు. కోటరీ వల్లే తాను జగన్ కు దూరమయ్యానని చెప్పారు. కోటరీ మాటలు వినొద్దని జగన్ కు స్పష్టంగా చెప్పానని తెలిపారు.

## మే నెల నుంచి సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు: మంత్రి నాదెండ్ల

కాకినాడ రూరల్ : నియోజకవర్గం పండూరులో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి, ప్రతి ఇంటికి సంక్షేమం చేరాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని తెలిపారు. మే నెల నుంచి పాఠశాలలు తెరిచే సమయానికి సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయనున్నట్లు మంత్రి మనోహర్ తెలిపారు. దీని కోసం 1 లక్ష 14 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నామని చెప్పారు.ఏప్రిల్ నుంచి కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని, మే నెలలో తల్లి వందనం పేరుతో రూ.15 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు.



# వైఎస్ ఆర్ సిపి ఆధ్వర్యంలో "యువత పోరు" అదుర్స్...

## వై సి పి శ్రేణులను కట్టడి చేయడంలో పోలీసులు తుస్...









రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 12: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు బాపట్ల జిల్లా కేంద్రం బాపట్ల పట్టణం లో బుదవారం యువతపోరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు జిల్లా నలుమూలల నుండి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ స్థాయిలో తరలివచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు చేరుకోగా వైసీపీ శ్రేణులను కలక్టరేట్ లోనికి వెళ్ళనీకుండా పోలీసులు గేటు వద్ద అడ్డగించడంతో కొంత ఉద్రిక్తత చోటు చేసుకుంది. వైసిపి నాయకులు పోలీసులకు మధ్య జరిగిన తోపులాటలో వేమూరు నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ వరకూటి అశోక్ బాబు క్రిందపదిపోయూరు. ఐనప్పటికీ వైసీపీ శ్రేణులు పోలీసులను సైతం లెక్కచేయకుండా పోలీసులతో సహా బార్కెట్లను నెట్టివేసి లోనికి చొచ్చుకు వెళ్లారు. వైసిపి నేతలు కలెక్టరేట్ లోనికి వెళ్ళకుండా పోలీసులు కలక్టరేట్ బయట ఉన్న గేట్లను మూసివేసి తాళం వేయటంతో మాజీ మంత్రి బాపట్ల జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షులు మెరుగు నాగార్జున, బాపట్ల ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి, వరకూటి అశోక్ బాబు, చీరాల ఇంచార్జ్ కరణం వెంకటేష్, రేపల్లె ఇంచార్జ్ ఈవూరు గణేష్, గాదె మధుసూదన రెడ్డి లాంటి తదితర వై.సి.పి నాయకులు గేటు బైట బైఠాయించారు. ఎట్టకేలకు డిఎస్పి రామాంజనేయులు చొరవతో కేవలం నాయకులను మాత్రం లోనికి అనుమతించగా కోన రఘుపతి, మెరుగు నాగార్జున, అశోక్ బాబు, కరణం వెంకటేష్, ఈవూరు గణేష్, గాదె మధుసూదన రెడ్డి తదితరులు కలెక్టర్ వెంకట మురళికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షులు మెరుగు నాగార్జున మాట్లాడుతూ గిట్టుబాతుదరలేక రైతులు ఆలో లక్ష్మణా అంటున్నారని, అకారణంగా కరెంటు బిల్లలు పెంచేశారని, తగ్గించమని కుడా మొ రపెట్టుకు న్నామ న్నారు. గతంలో ...రైతుల ..కోసం రోడ్డు ఎక్కాం పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించేందుకు రోడ్ ఎక్కాం నేడు ఫీజు రీయింబర్స్మెంట్, నిరుద్యోగ భృతికోసం రోడ్డుఎక్కం మెడికల్ కాలేజీ కోసం రోడ్డెక్కాం, ప్రభుత్వానికి కనువిప్పు కలిగేందుకై నేడు రోడ్డు ఎక్కాము అని అన్నారు. మీరు ఇచ్చిన వసతి దీవెన, విద్య దీవెన వంటి హామీలు వెంటనే విడుదల చేయాలని హేచ్చరించారు.

# కమిషన్ గుర్తించిన 28 వాటాదారులలో రాజకీయ పార్టీలు కీలకమైన వాటాదారులలో ఒకటి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 12: చట్టపరమైన చట్రంలో ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేయడానికి పరస్పర చర్చ కోసం భారత ఎన్నికల సంఘం ప్రత్యేకంగా వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులను సీనియర్ నాయకులను ఆహ్వానిస్తుందని బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఆర్ వో, జిల్లా ఎన్నికల అధికారి, చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ స్థాయిలో ఏవైనా పరిష్కరించని సమస్యల ఉంటే ఈ ఏడాది ఏప్రిల్ 30 వ తేదీ నాటికి అన్ని జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల నుండి భారత ఎన్నికల సంఘం సూచనలను ఆహ్వానిస్తోందని ఆయన తెలిపారు .మంగళవారం ఈ నెల 11వ తేదీన రాజకీయ పార్టీలకు జారీ చేసిన వ్యక్తిగత లేఖలో కమిషన్ ఏర్పాటు చేసిన చట్టానికి అనుగుణంగా ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి పరస్పర అనుకూల మైన సమయంలో వివిధ పార్టీల అధ్యక్షులు, పార్టీ సీనియర్ సభ్యులతో పరస్పర చర్చకు కూడా ఆహ్వానించిందని ఆయన అన్నారు. అంతకు ముందు గత వారం భారత ఎన్నికల సంఘ సమావేశం సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రత్యేక ంగా చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్, డిస్ట్రిక్ ఎలక్షన్ ఆఫీసర్, ఈ ఆర్ ఓ లను ఈ విషయమై ఆదేశించారని ఆయన చెప్పారు. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు-, రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా పరస్పర చర్చలు జరపాలని, అటువంటి సమావేశాలలో అందిన ఏవైనా సూచనలను ఉంటే చట్టబద్ధంగా ఇప్పటికే అమలులో ఉన్న చట్టపరమైన చట్రం పరిధిలో పరిష్కరించాలని ఈ ఏడాది మార్చి 31వ తేదీ లోపు కమిషన్ చర్య తీసుకున్న నివేదికను సమర్పించాలని కూడా కమిషన్ రాజకీయ పార్టీలను కోరిందని అన్నారు .రాజ్యాంగం మరియు ఎన్నికల ప్రక్రియల యొక్క అన్ని అంశాలను కవర్ చేసే చట్టబద్ధమైన ఫ్రేమ్ వర్క్ ప్రకారం కమిషన్ గుర్తించిన 28 వాటాదారులలో రాజకీయ పార్టీలు కీలకమైన వాటాదా రులలో ఒకటని అన్నారు.

# పోలీస్ సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటాం:జిల్లా ఎస్పీ తుషార్ డూడి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 12: పోలీస్ సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటామని బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఏఆర్ ఎస్ఐ ఎమ్.సంపూర్ణ రావు మృతి చెందినారు. వారి సతీమణి మార్తమ్మకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఫ్లాగ్ ఫండ్, విడో ఫండ్ చెక్ లను జిల్లా ఎస్పీ స్వయంగా అందజేసినారు. బాపట్ల జిల్లా ఏఆర్ విభాగంలో ఎస్ఐ గా విధులు నిర్వహించే ఏఆర్ఎస్ఐ 1626, ఎమ్.సంపూర్ణ రావు 1991 సం.లో కానిస్టేబుల్ గా నియమితులయ్యారు. ది.10.01.2025 న విధులకు వెళుతూ చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 216 పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందినారు. వారి సతీమణి మార్తమ్మకు విడో ఫండ్ రూ.50,000/-, ఫ్లాగ్ ఫండ్ రూ. 25,000/- ల చెక్కు లను జిల్లా ఎస్పీ స్వయంగా అందజేసినారు. ఈ సందర్భంగా ఏఆర్ఎస్ఐ సతీమణి, వారి పిల్లలతో ఎస్పీ మాట్లాడారు. వారి పిల్లల చదువుల గురించి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. అటువంటి వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. మనం అందరం ఒక పోలీసు కుటుంబమని ఏదైనా సమస్య వచ్చిన, ఏ సహాయం కావాలన్నా తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. వాటిపై తక్షణం స్పందించి ఆ సమస్య పరిష్కరానికి తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసరావు, బి సెక్షన్ సూపర్డెంట్ కే రాధిక ఇతర అధికారులు ఉన్నారు.

# తిరునాళ్ల ఏర్పాట్లపై మొదటి సమావేశం



రాయల్ జర్నలిజం (కాకుమాను) రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన కొండపాటూరు శ్రీ పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం ఏప్రిల్ 22వ తేదీన జరుగు సందర్భముగా, గ్రామంలో వేంచేసి ఉన్న"శ్రీ పోలేరమ్మ" అమ్మవారి తిరుణాల జరగబోవు సందర్భంగా మంగళవారం వార్షిక తిరునాళ్ల జాతర ఉత్సవాల నిర్వాహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కాకుమాను తహసిల్దార్ వెంకట స్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహిం చారు. వివిధ శాఖల సమన్వయంతో తిరునాళ్లను ఘనంగా నిర్వహించాలని ఆయన అన్నారు .తిరునాళ్ల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు నిర్వహిం చాలని సూచించారు. విద్యుత్ సౌకర్యం ,గ్రామోత్సవ నిర్వహణ , త్రాగునీరు, రోడ్లు, తదితర మౌలిక వసతులు పై చర్చించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో సురేష్ బాబు, ప్రతిపాడు సీ.ఐ గన్నవ రపు శ్రీనివాసరావు ఎస్సై పృథ్వి ఏకనాథ్ ,ఆల య ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

# కుప్పంలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు చేయాలి

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



రాయల్ జర్నలిజం, కుప్పం, మార్చి 12 : తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అసెంబ్లీ మండలి సమావేశంలో మాట్లాడుతూ ట్రిపుల్ ఐటి ఇప్పటికే కడప, శ్రీకాకుళం, నూజివీడు, ఒంగోలులో ఉన్నాయని పేర్కొన్నారు. చిత్తూరు లో ట్రిపుల్ ఐటి లేదని వాటిని చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో సుమారు 600 పైచిలుకు ఎకరాల్లో ద్రావిడ విశ్వవిద్యాలయం నెలకొని ఉందన్నారు. అందులో ట్రిపుల్ ఐటి ఏర్పాటు చేసి చిత్తూరు జిల్లా వాసులకు ట్రిపుల్ ఐటి విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మండలి సమావేశంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కోరారు.

# పదవతరగతి పరిక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు...

## ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష గదికి పంపాలి ..
## ఇన్విజిలేటర్లు, సూపర్వైజర్లు, సిబ్బంది సెల్ ఫోన్లతో పరీక్షా కేంద్రాలకు రాకూడదు..
## పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ కొనసాగించాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 12: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లా కలెక్టర్ల తో విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జరగబోవు పదవ తరగతి పరీక్షలు మరియు ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. బుధవారం సాయంకాలం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశం లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ పై పలు సూచనలు, స్వచ్చాంధ్ర కార్యక్రమాలు మరియు పి 4 సర్వే, మొదలగు పలు ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో 6,19,275 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్ష వ్రా యబోతునారని. పరీక్షల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని, ప్రతి పరీక్ష గది యందు సరియైన వెలుతురు , ఫ్యాన్లు , త్రాగునీటి సౌకర్యం, బాత్రూం సౌకర్యం కలిపించాలని , పరీక్ష వ్రాసే అభ్యర్థులు అందరూ నిర్దేశిత సమయం కు ఉండాలని, పరీక్షల నిర్వహణకు పోలీసు వారు ముందుగానే సంబంధిత పరీక్ష కేంద్రాలకు కావలసిన బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించినారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష గదికి పంపాలని , ఇన్విజిలేటర్లు ,సూపర్వైజర్లు, సిబ్బంది సెల్ ఫోన్లతో పరీక్షా కేంద్రాలకు రాకూడదని , పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ కొనసాగించాలని ఆదేశించారు. ప్రతి మూడవ శనివారం ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ దివస్ గా పాటించి వంద శాతం ప్రజల భాగస్వామ్యం తో కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధుల భాగస్వామ్య ఉండాలని కోరారు. అన్ని ప్రవేట్ సంస్థలలో కూడా కార్యక్రమాలు జరిగే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సారి థిమ్ " రీ యూజబుల్స్ ను ప్రోత్సహించే ఉద్దేశ్యం" కావున ఈ విధమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అక్టోబరు 2 వ తారీఖు నాటికి కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ 100% సాధించే దిశగా అడుగులు ముందుకు వేయాలని కోరారు.కిచెన్ గార్డెన్స్ ను ప్రోత్సహించే చర్యలు చేపట్టాలని, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలను ప్రోత్సహించే చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అనేక కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలయిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్, రెవెన్యూ సర్వీసెస్, ఆసుపత్రులు , గుడు లలో లు మొదలగునవి అమలు జరుగుతున్న తీరు పై ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రణాళికతో అభిప్రాయ సేకరణ ప్రజల నుండి ఐవిఆర్ఎస్ , వాట్సప్ , మరియు క్యూఆర్ కోడ్ ల ద్వారా సేకరించడం జరిగిందని అందులో కొన్ని జిల్లాలు కొన్ని విషయాల లో వెనుకబడి ఉన్నాయని తెలియజేశారు.వీటిని జిల్లా కలెక్టర్ లు సమీక్షించుకొని లోటు పాట్లు సరి చేసుకునే చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ,జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, సిపిఓ శ్రీనివాసరావు, డిఈఓ పురుషోత్తం,ఎస్ ఇ ఆర్ డబ్లు ఎస్ అనంతరాజు, డిపిఓ ప్రభాకర్, డి ఎల్ డి ఓ విజయలక్ష్మి, బాపట్ల ఆర్డిఓ గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్‌కి జీతాలు పెంచాలి

## సూపరింటెండెంట్, అడ్మినిస్ట్రేటర్ లకు సిఐటియు శానిటేషన్ వర్కర్స్ యూనియన్ వినతి



కాకినాడ (రాయల్ జర్నలిజం,)మార్చి , 12 : కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో శానిటేషన్ వర్కర్స్ కు జీతాలు పెంచాలని సిఐటియు శానిటేషన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి, అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్ లకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కోకన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ కు కనీస వేతన జీవో 2020 వచ్చిందని తెలిపారు. ఆ జీవో ప్రకారం 16 వేల రూపాయలు జీతం పేర్కొన్నారని, అయితే పీఎఫ్ ఈఎస్ఐ విషయంలో యజమానులు చెల్లించవలసిన వాటా కూడా కార్మికుల జీతాల నుండే మినహాయించడం వల్ల నెలకు 1600 రూపాయలు ప్రతి కార్మికుడు నష్టపోవడం జరిగిందన్నారు. జీవో విడుదలై నాలుగు సంవత్సరాలు గడిచిందని ఈ కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. అందువల్ల పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేయాలని కోరుతున్నామన్నారు. చట్ట ప్రకారం పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని, బోనస్ చెల్లించాలని, ఆరు నెలలకు ఒకసారి కార్మిక శాఖ విడుదల చేసే పాయింట్స్ ప్రకారం విడిఎ అమలు చేయాలని, పేస్లిప్ ఇప్పించాలని, ప్రతినెల 5వ తేదీ లోపు జీతాలు చెల్లించాలని, ప్రమాదవశాత్తు మరణిస్తే ఆరు లక్షల రూపాయలు పరిహారం అందించాలని, శానిటేషన్ కార్మికులకు సబ్బులు, నూనెలు, చెప్పులు, టవల్స్ ఇప్పించాలని కోరుతున్నామన్నారు. దీనిపై సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి స్పందిస్తూ కార్మికుల కోర్కెలను డిఎంఈవారి దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్ మాటాడుతూ కార్మికుల సమస్యలను అధికారులతో చర్చిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్. విజయ్ కుమార్, జె.శేషు, జె.లక్ష్మి ప్రియ, ఆర్. రమేష్, బి. మంగతాయారు, సిహెచ్. పుష్ప , మీసాల కుమారి , ఎస్. వాసు, బి. శ్రీకాంత్, డి. దుర్గాప్రసాద్, ఎం. రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తీరుపై వైసీపీ యువత పోరు



కాకినాడ (రాయల్ జర్నలిజం,)మార్చి , 12 : యువతకు మేలు చేస్తానని చెప్పి గద్దెనెక్కి 9 నెలలు దాటినా వారికోసం ఎటువంటి హామీలు అమలు చేయ కుండా,అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైకాపా యువత పేరుతో పోరుకు దిగారు. కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా వైసీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తమ నిరసన తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రామలింగేశ్వరరావు (రాజా) మాట్లాడుతూ గత తొమ్మిది నెలల కిందట అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమయిందని దుయ్యబట్టారు. అలాగే విద్యార్థులకు ఇవ్వవలసిన అమ్మ ఒడి, మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, నిరుద్యోగ భృతి, డీఎస్సీ కానీ అమలు చేయలేదని కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఇటువంటి వాటిని ప్రశ్నించకుండా కొంతమంది ఆవిర్భావ సభలు పెట్టుకోవడం శోచయమని తెలిపారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు తప్పా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన చర్యలు తీసుకోవడంలేదని రాజా దుయ్యబట్టారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే తమ అధినేత వైఎస్ జగన్ ఆదేశం మేరకు ప్రజలకు ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై తమ నిరసన వినిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, వంగా గీత, తోట నరసింహం ముద్రగడ పద్మనాభం, నాయకులు దవులూరి దొరబాబు, రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, సుంకర శివప్రసన్న తదితరులు పాల్గొన్నారు అంతకు ముందు కాకినాడ బాలా త్రిపుర సుందరి ఆలయం వద్ద ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండా ఎగురువేసి అనంతరము దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయమునకు బయలుదేరారు. అనంతరం అక్కడ తమ నిరసనను వ్యక్తం చేసి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి వినతి పత్రం అందించారు.



# తిరుమల శ్రీవారి అన్నదానానికి 10 టన్నుల కూరగాయల వితరణ అనేది ఎంతో గొప్ప విషయం



అమరావతి: సెంట్రల్ నియోజకవర్గంలోని 32వ డివిజన్ లోటస్ ల్యాండ్ మార్కు నుంచి తిరుమల శ్రీవారి అన్నదానానికి 10 టన్నుల కూరగాయల వితరణ మరడ నాగేంద్రరావు , బత్తుల రవికుమార్ సహకారంతో ఏర్పాటుచేసిన కూరగాయల లారీ నీ జండా ఊపి ప్రారంభించిన ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ:-తిరుమల శ్రీవారి అన్నదానానికి ప్రతిరోజు పెద్ద మొత్తంలో కూరగాయలు అవసరం అని, భక్తులు అందించే కూరగాయల విరాళాలు ఈ అన్నదాన కార్యక్రమాన్ని టిటిడి విజయవంతంగా నిర్వహించడానికి సహాయపడతాయి అని, తిరుమల శ్రీవారి అన్నదానానికి నిత్యం 8 నుంచి 10 టన్నుల కూరగాయలు వినియోగిస్తుంటారు, ఇలా కూరగాయలను వితరణ చేయడం వల్ల అన్నదానంలో భక్తులకు నాణ్యమైన భోజనం అందించడానికి సహాయపడుతుంది అని..2006 నుంచి క్రమం తప్పకుండా కూరగాయలు పంపిస్తుండటం అభినందనయం అని,గత ప్రభుత్వ హయాంలో హిందూ మనోభావాలు దెబ్బ తినేలా తిరుమలలో పాలన జరిగింది. గత వైసీపీ కాలం లో అన్యమత ప్రచారం,నెయ్యి కల్తీ చేశారు అని, 9 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో గత ప్రభుత్వ తప్పిదాలను చక్కదిద్దేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రక్షాళన చేపట్టి, తిరుమల పవిత్రత , విశిష్టత పెంచేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుంది అని.తిరుమలలో ఐదేళ్లుగా దూరమైన సౌకర్యాలను పునరుద్ధరించిన టిటిడి క్యూలైన్లో భక్తులకు పాలు, అల్పాహారం, సాంబార్ అన్నం పంపిణీ చేస్తున్నారు, క్యూలైన్లో ఎక్కువసేపు నిరీక్షణ లేకుండా చర్యలు కూడా తీసుకుని భక్తులకు ఎన్నో సౌకర్యాలను అందిస్తుందని. ఈ కార్యక్రమంలో:- కార్పొరేటర్ చెన్నగిరి రామ్మోహన్, మరడ నాగేంద్రరావు ఆధ్వర్యంలో బత్తుల రవికుమార్, వెలగ సురేష్, సాంబశివ రాజు, నవీన్, తదితరులు పాల్గొన్నారు...

# నియోజక అభివృద్ధికి నిధులు మంజూరు చెయ్యండి..

- కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పించే విధంగా చర్యలు తీసుకోండి....
- సీఎం ను కోరిన కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే “పిల్లి” దంపతులు



కాకినాడ (రాయల్ జర్నలిజం,)మార్చి , 12 : వాలంటీర్లు అందరిని కొనసాగించాలని, ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు 10 వేలు వేతనం చెల్లించాలని, 9 నెలలుగా బకాయి పెట్టిన వేతనాలు తక్షణం విడుదల చేయాలని కోరుతూ ఏపీ గ్రామ, వార్డు వాలంటీర్ల సంఘం సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో మార్చి 17వ తేదీన చలో విజయవాడ నిర్వహిస్తున్నామని సంఘం జిల్లా కో కన్వీనర్ ఇనుకోటి వరుణ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ,ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు వాలంటీర్లు అందరినీ కొనసాగిస్తామని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పదివేలు వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా వాలంటీర్లకు న్యాయం చేయలేదని, అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు చెబుతూ తప్పించుకుంటున్నారని విమర్శించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు ఎన్నికల ముందు లక్ష మంది మహిళలు పనిచేసే వాలంటీర్ల కడుపుకొట్టే ఉద్దేశం తనకులేదని చెప్తూనే వాలంటీర్లను కొనసాగిం చకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలకు వాలంటీర్ వ్యవస్థ ఉండాలని, ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలు చేసే ఉద్దేశం లేదు కాబట్టే వాలంటీర్లను కొనసాగించట్లేదా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయించుకునేందుకు వాలంటీర్లు అందరూ మార్చి 17వ తేదీన వేలాదిగా విజయవాడకు తరలివచ్చి డిమాండ్లు సాధించుకోవాలని తెలిపారు.





# ఇంటి నిర్మాణ పనులకు ఆర్థిక చేయూత పట్ల కృతజ్ఞతలు: ఆర్. సుజాత



రాజమహేంద్రవరం (రాయల్ జర్నలిజం,)మార్చి , 12 : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మా స్వంత ఇంటి కల సాకారం కాబోతుండడం ఎంతో ఆనందాన్ని ఇస్తోందని రాజానగరం ఎస్సి కులానికి చెందిన రాపాక సుజాత తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.బుధవారం రాజానగరం లో హౌసింగ్ అధికారులు లబ్దిదారుల కలిసి వారికి ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయం వివరాలు తెలియ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజానగరం కి చెందిన రాపాక సుజాత లింటల్ వరకూ ఇంటి నిర్మాణ పనులను పూర్తి చేశామని, ఆర్థిక ఇబ్బందులు వల్ల తదుపరి నిర్మాణం చేపట్టడం సాధ్యం కాలేదని తెలిపారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అందించిన 50 వేల రూపాయలతో ముందుకి రావటం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియ చేస్తున్నట్లు తెలిపారు.మండల పరిధిలో ఇంకా ఇంటి నిర్మాణ పనులను పూర్తి చెయ్యవలసిన మొత్తం 721 లబ్ధిదారుల్లో ఎస్సీలు 321 , ఎస్టీలు ఏడుగురు , బీసీలు 393 మంది ఉన్నారన్నారు.. క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయం వివరాలు తెలియ చేస్తూన్నట్లు అధికారులు తెలిపారు. గృహ లబ్దిదారులు ఈ అవకాశాన్ని తక్షణం సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి నిర్మాణ పనులను మే నెలాఖరు నాటికి పూర్తి చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి రాజ్ కుమార్,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# యువత పోరు నిర్వహించే అర్హత వైసిపికి లేదు

## రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి



రాయల్ జర్నలిజం,మార్చి 12 : చిత్తూరు జిల్లా కుప్పం మండలంలోని టిడిపి కార్యాలయంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మణి బుధవారం మీడియాతో మాట్లాడుతూ యువతను మోసం చేసిన వైసీపీకి యువత పోరు కార్యక్రమాన్ని నిర్వహించే అర్హత లేదన్నారు. వైసిపి హయాంలో యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కనీసం ప్రయత్నం కూడా చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగ నిర్మూలనకు, ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తోందని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించి, రాష్ట్ర ప్రజలను ఆదుకుంటుందని పేర్కొన్నారు. యువత భవిష్యత్తుకు టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# ప్రపంచ గ్లకోమా “ దినోత్సవం



కాకినాడ(రాయల్ జర్నలిజం,)మార్చి , 12 :స్థానిక రామారావుపేట లో ఉన్న జయంతి కంటి ఆసుపత్రి లో ప్రపంచ గ్లాకోమా దినోత్సవం సంధర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి ,గ్లకోమా పైన అవగాహన కల్పించారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ” గ్లకోమా అనేది ఒక రకమైన కంటి వ్యాధి అని. ప్రస్తుతం ఈ వ్యాధికి మంచి వైద్యము అందుబాటులోకి వచ్చిందని. (గ్లకోమా) పైకేమీ అనుమానం రానీయకుండానే క్రమంగా చూపును హరించేస్తుందని అన్నారు.ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా శ్రీకాంత్ మాట్లాడుతూ”సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని,గ్లాకోమా ఒక సంక్లిష్టమైనది కంటి పరిస్థితి అని,కంటి లోపల ఉండే ఈ ఒత్తిడి కంటిలోపలి దృష్టి నాడిని దెబ్బతీస్తుందని, ఇది కంటి నుండి మెదడుకు దృశ్య సమాచారాన్ని ప్రసారం చేయడానికి బాధ్యత వహిస్తుందనిబీ చికిత్స చేయకుండా వదిలేస్తే, గ్లాకోమా ప్రగతిశీల మరియు కోలుకోలేని దృష్టిని కోల్పోయేలా చేసి, చివరికి అంధత్వానికి దారితీస్తుందని అన్నారు. దృష్టి నష్టాన్ని నిరోధించడానికి వివిధ చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయి. చికిత్స యొక్క ప్రాథమిక ఉద్దేశ్యం ఇంట్రాకోక్యులర్ ప్రెజర్ ని సురక్షిత స్థాయికి తగ్గించడం, తద్వారా ఆప్టిక్ నరాల దెబ్బతినే అవకాశం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డా జయంతి, డా చైతన్య, డా సిరాజ్, డా శ్రీవల్లి పాల్గొన్నారు.

# తమిళనాడులోనూ ఢిల్లీ తరహా లిక్కర్ స్కామ్.. ఈడీ సోదాల్లో తేలిందంటే..?

న్యూఢిల్లీ : గత రెండేళ్లుగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ అంశం రాజకీయంగా ఎలాంటి మార్పులు తీసుకువచ్చిందో చూశాం.. ఢిల్లీ సీఎం సహా పలువురు ఎంపీ, ఎమ్మెల్సీలు సైతం ఈ కేసులో ఇన్వాల్వ్ అయ్యారన్న ఆరోపణలతో అరెస్ట్ అయ్యి నెలల తరబడి జైలులో ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ తర్వాత ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు కూడా చోటు చేసుకున్నాయి. తాజాగా తమిళనాడులో కూడా లిక్కర్ స్కామ్ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలోనే అనుమానంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ చేస్తున్న సోదాల్లో దిమ్మతిరిగే నిజాలు బయటపడుతున్నట్టు తెలుస్తోంది. లిక్కర్ అమ్మకాలు, అధికారిక లెక్కల్లో చూపని విక్రయాలకు సంబంధించి వందల కోట్ల రూపాయలు చేతులు మారినట్టు ప్రాథమికంగా అధికారులు గుర్తించినట్టు తెలుస్తోంది.తమిళనాడులో గత 20 సంవత్సరాలుగా మద్యం దుకాణాలు ప్రభుత్వం ఆధీనంలోనే నడుస్తున్నాయి. తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా మద్యం షాపుల నిర్వహణ జరుగుతుంటాయి. గత కొన్ని ఏళ్లుగా తాస్మాక్ ఆధ్వర్యంలో జరిగే మద్యం క్రయ విక్రయాల్లో భారీగా అవకతవకలు జరుగుతున్నట్టు ఆరోపణలు వచ్చాయి. రాజకీయ నాయకులకు చెందిన డిస్టలరీస్ నుంచి షాపులకు మద్యం సరఫరా చేసి, వాటిని ప్రభుత్వ లెక్కల్లో చూపకుండా ఆ ఆదాయాన్ని డిస్టలరీస్ యజమానులు ప్రజాప్రతినిధులు అలాగే కొందరు అధికారులు కలిసి పంచుకుంటున్నట్టు అభియోగాలు ఉన్నాయి.ఈ నేపథ్యంలోనే ఇటీవల డీఎంకే కీలక నేత విద్యుత్ శాఖ మంత్రి సెంథిల్ బాలాజీ టార్గెట్‌గా ఐటీ,ఈడీ సోదాలు జరిగాయి. సెంథిల్ బాలాజీని ఈడీ అధికారులు అరెస్టు చేశారు. ఇటీవలే బాలాజీ బెయిల్‌పై విడుదలై బయటకు వచ్చారు. అయితే మరోసారి మార్చి 6వ తేదీ నుంచి తమిళనాడులో సెంథిల్ బాలాజీ, అలాగే మద్యం అమ్మకాల్లో అక్రమాలు జరిగాయంటూ ఝాహీఞజ కేంద్ర కార్యాలయంతో పాటు పలు డిస్టలరీస్ పైనా ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ సోదాల్లో లెక్కల్లో చూపని 40 లక్షల రూపాయల నగదును సీజ్ చేశారు. అలాగే మద్యం విక్రయాల్లో అక్రమాలు జరిగాయన్న అనుమానానికి సంబంధించి కీలకమైన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.తమిళనాడు ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న మద్యం విక్రయాలకు సంబంధించి మద్యం సరఫరా చేస్తున్న డిస్టలరీస్ యజమానులు డిఎంకెలో కీలక నేతలుగా మాజీ మంత్రులుగా ఎంపీలుగా ఉన్న విషయాన్ని ఈడీ అధికారులు గుర్తించారు. అగ్రిమెంట్ ప్రకారం ప్రభుత్వానికి సరఫరా చేయాల్సిన ధరలతో పోల్చితే నేరుగా షాపులకు మద్యం పంపించినట్లు ఈడీ గుర్తించింది. మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం ప్రభుత్వానికి అధికారికంగా విక్రయించడం కంటే ఎక్కువగా ఉండడంతో ఈ తరహా అక్రమాలు జరుగుతున్నట్టు ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది.ఇటీవల కాలంలో మద్యం అక్రమంగా విక్రయాల ద్వారా సుమారు 1000 కోట్ల రూపాయలు లంచంగా డిస్టలరీస్ వ్యాపారులు మొట్ట చెప్పినట్టు తెలుస్తోంది. అయితే ఇంత మొత్తం ఎవరికీ చేరింది? ఇందులో ఎవరు కీలకంగా వ్యవహరించారు? అన్న అంశంపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. మద్యం అక్రమాలపై ఈడి మరింత లోతుగా విచారణ జరిపిన తర్వాత ఢిల్లీ తరహాలో ఇక్కడ కూడా అరెస్టలు తప్పవని రాజకీయంగా జరుగుతున్న చర్చ.

# భద్రాద్రి రామయ్య భక్తులకు తీపి కబురు.. ఆన్‌లైన్‌లో కళ్యాణోత్సవ టికెట్లు, వివరాలివే..



Bhadchalam Temple Timing 2025: Kalyanam Tickets Price and Sevas Online Booking

హైదరాబాద్: భద్రచాలం రామయ్య భక్తులకు ఆలయ ఈవో గుడ్‌న్యూస్ చెప్పారు. కళ్యాణ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన సెక్టార్ టికెట్లను ఆన్‌లైన్‌లో ఉంచినట్లు తెలిపారు. ఈనెల 30 నుంచి ఏప్రిల్ 12 వరకు బ్రహ్మోత్సవాలు జరగనుండగా.. ఏప్రిల్ 6న స్వామి వారి కల్యాణం జరగనుంది. ఈ మేరకు ఆన్‌లైన్‌లో టికెట్ల అందుబాటులో ఉంచినట్లు ఆలయ ఈవో వెల్లడించారు.తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రం, దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం బ్రహ్మోవాలకు రెడీ అవుతోంది. మార్చి 30 నుంచి ఏప్రిల్ 12 వరకు శ్రీరామ నవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో ఇదివరకే ప్రకటించారు. తాజాగా.. రామయ్య భక్తులకు ఆలయ ఈవో రమాదేవి గుడ్‌న్యూస్ చెప్పారు. భద్రాచలంలో శ్రీరామనవమి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు సెక్టార్ టికెట్లను ఆన్‌లైన్‌లో విక్రయించనున్నట్లు ఈవో తెలిపారు. నేటి నుంచి ఈ టికెట్లు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఏప్రిల్ 6న శ్రీరామ నవమి వార్షిక కళ్యాణాన్ని మిథిలా మండపం ప్రాంగణంలో కూర్చుని నేరుగా వీక్షించేందుకు ఈ సెక్టార్ టికెట్లను కొనాల్సి ఉంటుందని చెప్పారు. భద్రాచలం ఆలయ వెబ్‌సైట్ https://bhadradritemple. telangana.gov.in నుంచి ఈ టికెట్లు పొందవచ్చునని ఈవో తెలిపారు.రూ.7,500 విలువైన సెక్టార్ టికెట్‌పై ఇద్దరు భక్తులకు ప్రవేశం ఉంటుందని చెప్పారు. ఈ టికెట్లు కొనుగోలు చేసిన వారికి స్వామివార్ల శేష వస్త్రాలైన చీర, పంచెతో పాటుగా.. 400 గ్రాముల కళ్యాణ లడ్డూ, కల్యాణ తలంబ్రాల ప్యాకెట్, సచిత్ర రామాయణ పుస్తకం అందిస్తారని తెలిపారు. స్వామివారి కల్యాణం జరిగిన రోజునే ప్రధాన ఆలయంలో ధ్రువమూర్తులను సైతం దర్శించుకోవచ్చునని చెప్పారు. ఇక రూ.2,500, 2,000, 1,000, 300, 150 విలువైన దర్శన టికెట్లలో ఏది కొనుగోలు చేసినా ఆ ధరకు సంబంధించిన విభాగంలో ఒక భక్తుడికి ప్రవేశం ఉంటుందని ఈవో వెల్లడించారు.ఉత్సవాల్లో భాగంగా.. ఏప్రిల్ 7న సీతారాముల వారికి మహా పట్టాభిషేకం కార్యక్రమం ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించి రూ.1,500 టికెట్‌పై ఇద్దరు భక్తులకు ప్రవేశం కల్పించనున్నట్లు తెలిపారు. రూ.500, రూ.100 టికెట్లలో ఏది కొన్నా ఆ విభాగంలో ఒక భక్తుడికి ప్రవేశం కల్పిస్తామని చెప్పారు. ఆన్‌లైన్‌లో సెక్టార్ టికెట్ బుక్ చేసుకున్న భక్తులు ఈ నెల 20న ఉదయం 11 గంటల నుంచి ఏప్రిల్ 6న ఉదయం 6 గంటల వరకు భద్రాచలం రామాలయ కార్యాలయంలోని ఎంక్వైరీ కేంద్రంలో ఆన్‌లైన్ బుకింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను, ఐడెంటిటీ కార్డును చూపించి ఒరిజినల్ టికెట్లను తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.ఇక నేరుగా భద్రాచలం రాలేని భక్తులకు కూడా పూజకు అవకాశం కలిస్తున్నామని చెప్పారు. ఆన్‌లైన్‌లో రూ.5 వేలు చెల్లించి పరోక్ష పూజకు నమోదు చేసుకోవచ్చునని సూచించారు. అలాంటి భక్తులకు పూజచేసి కండువా, జాకెట్ ముక్క, ముత్యాల తలంబ్రాల ప్యాకెట్, పటిక బెల్లం ప్రసాదాన్ని ఆయా భక్తుల అడ్రస్‌కు పంపనున్నట్లు చెప్పారు. రూ.1,116 చెల్లించిన భక్తులకు ముత్యాల తలంబ్రాల ప్యాకెట్, పటిక బెల్లం ప్రసాదం అందించనున్నట్లు ఆలయ ఈవో వెల్లడించారు.

# చిత్తూరులో కాల్పుల కలకలం.. ఓ ఇంట్లోకి చొరబడిన దొంగలు.. హైటెన్షన్ వాతావరణం



అమరావతి : చిత్తూరులోని గాంధీరోడ్డులో కాల్పుల కలకలం రేపాయి. ఓ ఇంట్లోకి చొరబడిన దొంగల ముఠా రెండు తుపాలకులతో కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన ఇంటి యజమాని పోలీసులకు సమాచారం అందించారు. ఐదుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి 2 తుపాకులు, బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ కాల్పులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.చిత్తూరులో కాల్పులు కలకలంరేపాయి.. నగరంలోని గాంధీ రోడ్డులో ఉన్న ఓ ఇంట్లోకి తుపాకులతో దొంగల ముఠా చొరబడింది. వెంటనే యాజమాని సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో పాటుగా సకాలంలో పోలీసులు స్పందించి అక్కడికి చేరుకున్నారు. ఇంట్లోకి చొరబడిన దొంగల్లో ఐదుగుర్ని పోలీసులు అదుపులోకి తీసుకోగా.. ఇంట్లో ఉన్న మరికొందరు దొంగల్ని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. దొంగల నుంచి మూడు తుపాకీలను, బుల్లెట్లను సీజ్ చేసినట్లు సమాచారం.ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు స్పాట్‌కు చేరుకున్నారు.. దగ్గరుండి దొంగల్ని పట్టుకునేందుకు చేస్తున్న రెస్క్యూ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్నారు. ముందస్తు జాగ్రత్తగా దొంగలు చొరబడిన ఇంటి పరిసర ప్రాంతాల్లో ప్రజల్ని అక్కడి నుంచి పంపించేశారు.. భారీగా పోలీసుల్ని మోహరించారు.. ఆ ఇంట్లోని దొంగల్ని చాకచక్యంగా పట్టుకునే పనిలో ఉన్నారు. అయితే ఇంట్లో ఉన్న దొంగల దగ్గర తుపాకీలు ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులకు దొరికిపోయిన దొంగల నుంచి సమాచారం సేకరించి మిగిలిన వారిని కూడా అరెస్ట్ చేసే పనిలో ఉన్నారు.ఈ ఘటనపై మరో వాదన కూడా వినిపిస్తోంది.. దొంగలు చొరబడిన ఇంటి పక్కనే బ్యాంక్ ఉండటంతో.. వారు దోపిడీకి వచ్చారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి దీంతో బ్యాంకు చుట్టూ భారీగా పోలీసుల్ని మోహరించారు. దొంగలను పట్టుకునేందుకు ఎస్పీ ఆధ్వర్యంలో స్పెషల్ ఆపరేషన్ నడుస్తోంది.. ఈ దొంగలు ఆ ఇంట్లో కొంతమందిని బందీలుగా చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. పోలీసులు ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడిస్తే ఈ అంశాలపై క్లారిటీ వస్తుంది అంటున్నారు.మంగళవారం అర్ధరాత్రి దాటాక ఈ దొంగల ముఠా ఐడీబీఐ బ్యాంకు పక్కనే ఇంట్లోకి చొరబడినట్లు తెలుస్తోంది. అలాగే దొంగలు గాల్లోకి కాల్పులు జరపడంతో స్థానికంగా కలకలం రేపింది. ఈలోపు ఆ బిల్డింగ్ యాజమాని పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు చాకచక్యంగా ఐదుగురు దొంగలను అదుపులోకి తీసుకున్నారు. మిగిలినవారిని కూడా అదుపులోకి తీసుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ ఘటన చిత్తూరులో కలకలం రేపింది. మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# ఏపీలో తొలిసారి అక్కడే.. కలెక్టర్ 'ఉచిత భోజనం' ఐడియాకు హ్యాట్సాఫ్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను నడుపుతోంది. కేవలం రూ.5కే భోజనాన్ని అందిస్తోంది.. అదే స్ఫూర్తితో ఓ జిల్లా కలెక్టర్ సరికొత్త ఆలోచన చేశారు. కలెక్టరేట్‌కు వచ్చే అర్జీదారులకు ఉచితంగా భోజనం అందిస్తున్నారు.. ఓ చిన్న ఆలోచన వందలమంది ఆకలి తీరుస్తోంది. నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తారు.. జిల్లా నలుమూలల నుంచి అర్జీలు సమర్పించేందుకు ప్రజలు తరలివస్తున్నారు. అక్కడికి వచ్చేవారిలో కూడా పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారు ఉంటారు. జిల్లాలోని మండలాల్లోని గ్రామాల నుంచి ప్రతి సోమవారం 500 మందికి వరకు కలెక్టరేట్‌కు తరలివస్తుంటారు. అక్కడ గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి వినతిపత్రాలు సమర్పించడానికి కొంత సమయం పడుతుంది. వీరిలో చాలా మంది ఆర్థిక సమస్యతో హోటళ్లకు వెళ్లి భోజనం చేయకుండా పస్తులుండే పరిస్థితులు ఉన్నాయి.ఇలా సుదూర ప్రాంతాల నుంచి నెల్లూరు కలెక్టరేట్‌కు వచ్చే ప్రజల కోసం 'సుభోజనం' సహకారంతో ఉచిత భోజన వసతి అందిస్తున్నారు. కలెక్టర్ ఆనంద్ చొరవతో రాష్ట్రంలోనే తొలిసారిగా నెల్లూరు కలెక్టరేట్‌లో చేపట్టిన ఈ కార్యక్రమంపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఇలాంటి వారందరికీ ఉచిత భోజనం ఎంతో ఆసరా అని చెప్పాలి. ఈ ఉచిత భోజన సదుపాయానికి సంబంధించి.. అన్న క్యాంటీన్లకు భోజనం సరఫరా చేసే సుభోజనం సంస్థ కలెక్టరేట్‌కు ఆహారం పంపిస్తోంది. ఈ ఉచిత భోజనం మెనూలో అన్నం, కూర, పప్పు, పెరుగు, ఊరగాయ, స్వీట్ ఉన్నాయి.. కలెక్టరేట్‌కు వచ్చిన అర్జీదారులు తృప్తిగా భోజనం చేస్తున్నారు. ఈ ఉచిత భోజనాన్ని పేద, ధనిక తేడా లేకుండా దాదపుగా 400 మందికి వడ్డిస్తున్నారు.నెల్లూరు కలెక్టర్ ఆనంద్‌కు వచ్చిన ఈ ఆలోచనను వెంటనే ఆచరణలో పెట్టగా.. కలెక్టర్ నిర్ణయాన్ని, సహకరిస్తున్న ప్రభుత్వాన్ని ప్రశంసిస్తున్నారు. కలెక్టరేట్‌కు వచ్చేవారు బయటకు వెళ్లి భోజనం చేయాలంటే కనీసం రూ.100 అయినా ఖర్చు చేయాలి.. అలాంటిది ఉచితంగా, రుచికరమైన భోజనం తింటున్నామని అర్జీదారులు అంటున్నారు. తాము సుదూర ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కు వస్తున్నామని.. బస్సులు, ఇతర ఖర్చులే భారంగా మారాయని.. అలాంటప్పుడు బయట భోజనం చేయలేని పరిస్థితి ఉందంటున్నారు. ఈ ఉచిత భోజనం తమ కడుపునింపుతుందంటున్నారు.. ఎంతో రుచికరంగా కూడా ఉంటుందంటున్నారు.

# ఏపీలో ఉపాధి హామీ కూలీలకు గుడ్‌న్యూస్.. అకౌంట్‌లలోకి డబ్బులు, కీలక ప్రకటన



అమరావతి : ఏపీలో ఉపాధిహామీ పథకం కూలీలకు కేంద్రం తీపి కబురు అందించింది. వారికి చెల్లించాల్సిన వేతన బకాయిలను విడుదల చేయనున్నట్టు తెలిపింది. ఈ ఏడాది జనవరి నెలాఖరు నుంచి చేపట్టిన పనులకు వేతనాలను చెల్లించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ కృష్ణతేజ ఢిల్లీ వెళ్లి కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ అధికారుల్ని కోరారు. బకాయిల చెల్లింపై సానుకూలంగా స్పందించింది కేంద్రం. దీంతో మరో రెండు రోజుల్లో కూలీలందరికీ వేతనాలు ఖాతాల్లో జమ అవుతాయని కమిషనర్ కృష్ణతేజ తెలిపారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు తీపికబురు చెప్పింది. కూలీలకు చెల్లించాల్సిన పెండింగ్ వేతనాలు మరో రెండు రోజుల్లో విడుదలవుతాయని తెలిపింది. మరో వారం నుంచి పది రోజుల్లో మెటీరియల్ నిధులతో చేపట్టిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులూ విడుదలవుతాయంటున్నారు. ఏపీకి సంబంధించి ఉపాధి హామీ కూలీల వేతనాల బకాయిలు జనవరి నుంచి.. మెటీరియల్ బిల్లులు రెండు నెలల నుంచి రూ.2వేల కోట్లకుపైగానే పెండింగ్‌లో ఉన్నాయి. కేంద్రం నుంచి నిధులు విడుదల కావడంలో ఆలస్యమైందని.. అందుకే ఈ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.పెండింగ్ నిధుల అంశంపై ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్, డైరెక్టర్ కృష్ణతేజ ఢిల్లీ వెళ్లి కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ ఉన్నతాధికారులను కలిసి రిక్వెస్ట్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు సంబంధించిన పెండింగ్ బిల్లుల అంశాన్ని ప్రస్తావించారు.. వెంటనే నిధులు విడుదల చేయాలని అధికారుల్ని కోరారు. వెంటనే సానుకూలంగా స్పందన రావడంతో రెండు రోజుల్లో నిధులు విడుదల అవుతాయని కృష్ణతేజ తెలిపారు. మెటీరియల్ నిధులతో చేపట్టిన పనులకు సంబంధించిన డబ్బులు కూడా విడుదలవుతాయి అన్నారు. మెటీరియల్ నిధులు కేంద్రం నుంచి నిధులు విడుదలైన వెంటనే వెండర్స్ ఖాతాల్లో జమచేస్తామని చెప్పారు. మరోవైపు ఈ నెల 24, 25 తేదీల్లో జిల్లాల కలెక్టర్ల సదస్సు సచివాలయంలో జరగనుంది. శాఖల వారీగా గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల నివేదికలను వెంటనే సమర్పించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

త్వరలో 'పురసేవ' యాప్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు త్వరలో 'పురసేవ' యాప్‌ను అందుబాబులోకి తీసుకురానుంది. దీని ద్వారా ప్రజలు ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులతోపాటు సమస్యలపైనా ఫిర్యాదు చేయొచ్చన్నారు పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి, సురేశ్‌కుమార్. మున్సిపల్ కమిషనర్లతో ఆయన వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. పట్టణాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య పరంగా వెనుకబడిన వార్డులను గుర్తించి అక్కడ చెత్త పేరుకుపోయే ప్రాంతాలను పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. ప్రతి చోటా 100 శాతం ఇంటి నుంచి చెత్త సేకరణ జరగాలన్నారు.

# కన్నతండ్రే కాలునాగులా కాటేశాడు.. నరకం చూసిన మైనర్ బాలిక



అమరావతి : నాన్న అంటే నడిచే దేవుడిలా భావిస్తారు పిల్లలు. ముఖ్యంగా ఆడపిల్లలకు తండ్రితో ఎంతో ఎమోషనల్ బాండింగ్ ఉంటుంది. కూతుర్ని ఓ ప్రిన్సెస్‌లా చూసుకునే నాన్నలు మనకు సమాజంలో ప్రతి చోటా కనిపిస్తూనే ఉంటారు. ఆకతాయిలు ఏడిపించినా.. చదువులు ఒత్తిడి వేధిస్తున్నా.. ఇలా భరించలేని ఏ సమస్య వచ్చినా నాన్నతోనే షేర్ చేసుకుంటారు కొందరు కుమార్తెలు. కానీ ఓ తండ్రే కూతురి పాలిట కాలకేయుడయ్యాడు. కన్నబిడ్డనే చెరిచాడు. తండ్రి ఆకృత్యం గురించి బయటకు చెప్పలేక.. పంటి బిగునవ బాధను భరిస్తూ తల్లిడిల్లిపోయింది ఆ పాప. పాఠశాలలో ఆ అమ్మాయి ముభావంగా ఉండటాన్ని గమనించిన టీచర్.. ఏం జరిగిందని అడగ్గా.. జరిగిన దారుణాన్ని చెబుతూ బావురుమంది. దీంతో టీచర్స్ సాయంతో పాప పోలీసులకు వాంగ్మూలం ఇవ్వడంతో పోక్సో కేసు నమోదు అయ్యింది.రాజమండ్రి త్రీ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఓ వ్యక్తి(45) మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి 17 ఏళ్ల కిందట మ్యారేజ్ అవ్వగా.. ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. భార్యాభర్తల మధ్య అభిప్రాయ బేధాలు రావడంతో.. ఎనిమిదేళ్ల కిందట బిడ్డల్ని తీసుకుని భార్య అమ్మగారింటికి వెళ్లిపోయింది. తండ్రికి చేదోడుగా ఉండేందుకు.. పదిహేనేళ్ల పెద్ద కుమార్తె మూడేళ్లుగా అతని వద్దే ఉంటోంది. టౌన్‌లోని ఓ పాఠశాలలో 8వ తరగతి చదవుతుంది. మంగళవారం స్కూల్‌కు వచ్చిన బాలిక ముభావంగా ఉండడాన్ని టీచర్స్ గమనించారు. బాలికను దగ్గరికి తీసుకుని మాట్లాడితే.. తండ్రి చేస్తోన్న ఆకృత్యాన్ని వివరించి వెక్కి వెక్కి ఏడ్చింది. విషయం విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన టీచర్స్.. వారి సహకారంతో పోలీసులకు కంప్లైంట్ చేశారు. కొద్ది నెలల కిందట మద్యం మత్తులో తండ్రి తనపై తొలిసారి లైంగిక దాడి చేశాడని.. నాటి నుంచి నిత్యం అఘాయిత్యానికి పాల్పడుతున్నాడని పోలీసులకు బాలిక చెప్పింది. దీంతో పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలిస్తున్నారు.

# ముఖేష్ అంబానీతో చేతులు కలిపిన ఎలోన్ మస్క్.. ఇక భారత్‌లో రచ్చ రచ్చే..!




